అక్షర టైమ్స్

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా /శ్రీ సత్యసాయి జిల్లా

# అనంతపురంపై కదిరి జట్టు ఘన విజయం

**బౌలర్ల ధాటికి ప్రత్యర్థి కుప్పకూలింది**

**ప్రణయ్, నవదీప్ రాణించడంతో సునాయాస విజయం**

**ఏసీఏ కోచ్‌గా పదోన్నతి పొందిన ప్రవీణ్‌కు ఘన సన్మానం**



**కదిరి,జూలై 11.అక్షర టైమ్స్:-** కదిరి ప్రభుత్వ ఎస్‌టీఎస్ఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఏసీఏ కోచ్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీలో కదిరి జట్టు అద్భుత ప్రదర్శనతో అనంతపురం జట్టుపై ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఏఎస్‌వీ అనంతపురం జట్టును కదిరి బౌలర్లు చిత్తుగా కట్టడి చేశారు. క్రమశిక్షణతో బౌలింగ్ చేసిన సంతోష్ మరియు సాయి ప్రణీత్ చెరో ఐదు వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి బ్యాటింగ్‌ను కుప్పకూల్చారు. వారి ధాటికి అనంతపురం జట్టు కేవలం 103 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఏసీఏ--ఏడీసీఏ కదిరి జట్టు ఆత్మవిశ్వాసంతో ఆడింది. ప్రణయ్ ఆకట్టుకునే 47 పరుగులు, నవదీప్ విలువైన 40 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయిన కదిరి జట్టు లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకొని ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.

**ప్రవీణ్‌కు ఘన సత్కారం**

మ్యాచ్ అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇటీవల ఆంధ్రా క్రికెట్ సంఘం (ఏసీఏ) కోచ్‌గా



పదోన్నతి పొందిన కదిరి వాసి ప్రవీణ్ కు కదిరి మండల క్రికెట్ సంఘం, ప్లేయర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. క్రీడా రంగంలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి మండల క్రికెట్ సంఘం ప్రతినిధులు, ప్లేయర్స్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, కోచ్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని విజేతలను అభినందించారు.

# తన సహేతుకమైన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తనపైన ఎదురుదాడికి పిలుపునిస్తున్నావా కాలవ



**రాయదుర్గం,జూలై11.అక్షర టైమ్స్:-** అధికారం ఉంది కదా అని విర్రవీగితే అధికారం పోయినాక మీ పరిస్థితి పశ్చిమబెంగాల్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కన్నా ఘోరంగా ఉండబోతోంది ప్రశ్నించే తత్వం ఉన్న నా ఒక్కడి గొంతు ఆగిపోతే రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న లక్షకు పైగా కుటుంబాలు ప్రశ్నించడం మొదలెడతాయి నా ఒక్కడి ప్రశ్నల కే సమాధానం చెప్పలేక పోతున్న కాలవ, కకావికలమైపోతున్న కాలవ లక్ష కుటుంబాల ప్రశ్నలకు సమాధానం చెప్పగలరానా ఊరి కోసం, నా జనం కోసం, నా నియోజకవర్గ శాశ్వత ప్రయోజనాల కోసం బడిత పూజలకే కాదు, నా బలిదానానికి కూడా సిద్ధం గుమ్మగట్ట మండలం బేలోడు గ్రామంలో జరిగిన ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, 1000 ఓట్లు రాని వారు కూడా నన్ను ప్రశ్నిస్తున్నారు వారికి బడిత పూజ జరపాలని పిలుపునిచ్చారు, అంటే ప్రత్యక్షంగాను, పరోక్షంగాను, నాపై దాడి చేసి, నాకు, నా ప్రశ్నలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలకు సభాముఖంగా పిలుపునివ్వడం జరిగినది. అక్కడుండే ప్రతి ఒక్కరూ నా వారే, నా రాయదుర్గం నియోజకవర్గం సోదర సోదరీమణులే కాబట్టి వారెవ్వరికీ మీరు చెప్పినట్లు నాకు బడిత పూజ చేయాలన్న ఆశలు, ఆకాంక్షలు లేవు కాబట్టి, నేను వేస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో మీరు ఉన్నారు కాబట్టి , నా ప్రజలను, నా ఊరి వాళ్లను నాపై రెచ్చగొట్టి నువ్వు పబ్బం గడుపుకోవాలని చూస్తున్నావ్ అన్న విషయం నా ఊరి ప్రజలు ఇట్టే పసిగట్టేశారు.మీకంతగా బడిత పూజ చేయాలన్న ఆశ ఉంటే, నేనే ఒంటరిగా మీ ఇంటికి వచ్చి, మీ నట్టింట నిలబడతానని, నీకు ఇష్టం వచ్చినట్టు స్వయంగా మీరే నాపై బడిత పూజ చేసుకోవచ్చని నేను మీకు తెలియజేస్తున్నాను, సమయము, తేదీ మీరు చెప్పినా సరే, లేదంటే నన్ను చెప్పమంటే తనే నిర్ణయించుకొని సమయం సందర్భం ముందుగానే ప్రకటించి, మీ ఇంటికే వస్తా. నేనడిగిన సహేతుకమైన ప్రశ్నలకు మీ వద్ద సమాధానం లేదు కాబట్టి మీరు నన్ను శారీరకంగా హింసించాలనుకుంటున్నారు కాబట్టి అదేదో స్వయంగా మీరే మీ చేతులతో చేసే అవకాశం నేను మీకు కల్పించాలి అనుకుంటున్నాను, ఎందుకంటే, రాయదుర్గం నియోజకవర్గం లోనే పుట్టి పెరిగి భవిష్యత్తులో ఇదే మట్టిలో కలిసిపోయే వాడిని కాబట్టి, నా ఊరి, నా నియోజకవర్గం ప్రజలు ఎవరు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న నాపైన శారీరక దాడి చేయలేరు కాబట్టి, భవిష్యత్తులో మీలాంటి అవకాశవాదులు పొలిటికల్ టూరిస్టులు మా ఊరి నుండి వెళ్లిపోయిన తర్వాత వారి ఆలనా , పాలనా కూడా నేనే చూసుకోవాలి కాబట్టి నేను మా ఊరి వారు ఎవరి దగ్గర ఈ విషయమై గొడవ పడదలచుకోలేదు, కాబట్టి నేనే మీ ఇంటికి వస్తా మీ నట్టింట్లో నిలబడతా, నాకు బడిత పూజ చేసే ముందు నా ప్రశ్నలకు సమాధానం చెప్పండి.నాణ్యమైన మద్యం అతి తక్కువ ధరకే ఇస్తామని, మద్యపాన ప్రియుల ఓట్లు కొల్లగొట్టి ఇప్పుడు ప్రతి మద్యం బాటిల్ పైన గరిష్టదరకు మించి మీరు తీసుకుంటున్న అధిక మొత్తం ఎవరి జేబుల్లోకెళ్తోంది,రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా మైనింగ్ మాఫియా, మట్టి మాఫియా, ల్యాండ్ మాఫియా, ఇసుకాసురులు, భూ బకాసురులు , చెరువులనే చెరబడుతున్న చెంచా గాళ్లు, నిర్ణయించిన ధర కన్నా ఎక్కువగా అన్నదాతల వద్ద, చిరు వ్యాపారుల వద్ద వసూలు చేస్తున్న అక్రమ జకాతి వసూళ్లదారులు చేస్తున్న అక్రమ ఆదాయం, అక్రమార్జన, అక్రమ వసూళ్లు ఎవరి జేబుల్లోకి వెళ్తున్నాయి,పైన నేను చెప్పిన అవినీతి అక్రమాలు చేసే వారితోపాటు, గుళ్ళు గోపురాలను సైతం, మూలవిరాట్టు విగ్రహాలను సైతం కదిలించి అపచారం చేసిన వారందరూ నీ చుట్టూ ఎందుకు ప్రదర్శనలు చేస్తున్నారు అన్న నా ప్రశ్నకు సమాధానం చెప్పండి.గతంలో మీరు ప్రతి ఒక్క మీటింగ్లో కుప్పం కంటే ఎక్కువ నిధులు రాయదుర్గం నియోజకవర్గానికి తీసుకుని వచ్చానని ప్రగల్భాలు పలికేవారు కదా అందుకు సంబంధించిన 3300 కోట్ల నిధుల జీవోలను ఇప్పటిదాకా ఎందుకు మాకు చూపించట్లేదో సమాధానం చెప్పండి. గత నెలలో మీరు రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వ విజయాల గురించి చెప్తూ 1043 కోట్లు ఈ కూటమి ప్రభుత్వంలోనే రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి తీసుకు వచ్చానని నమ్మబలికితే, వాటికి సంబంధించిన జీవోలను రిలీజ్ చేయండి అని ప్రశ్నిస్తే ఇప్పటిదాకా ఎందుకు సమాధానం చెప్పలేదు, ఈ నా ప్రశ్నలకు బదిలిచ్చి మీరు నన్ను బడిత పూజ చేసిన నేను రెడీ. ఒంటరిగా నీ ఇంటికే రావడానికి నేను రెడీ.రాయదుర్గం ప్రశాంతతకు మారుపేరు, మీరు వేరే ఊరు నుంచి ఇక్కడికి రాజకీయం చేయడానికి వచ్చారా లేదా ఫ్యాక్షన్ ని ప్రోత్సహించి మాపై మాకు గొడవలు సృష్టించి మీ పబ్బం గడపడానికి వచ్చారామధ్యలో వచ్చిన వాడివి మధ్యలోనే వెళ్ళిపోతావు మాకు మాకు మధ్య గొడవలు పెట్టి మేము కొట్టుకుని చేస్తే మా శవాలపై రాజకీయం చేయాలని చూస్తున్న కాలవ, నా ప్రశ్నలకు సమాధానం చెప్పు, లేదంటే బహిరంగ సవాల్ కు సిద్ధమా,రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేసిన శాశ్వత ప్రయోజనాల అభివృద్ధి గురించి మరియు తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి చర్చకు సిద్ధమా,వేరే ప్రాంతం నుంచి వచ్చిన నీకు మా రాయదుర్గం ప్రజలు రెండోసారి కూడా ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు కల్లిబొల్లి కబుర్లతో కాలయాపన చేయకుండా, చేతనయినంత ఎక్కువ అభివృద్ధి చేసే విధంగా పోరాటం చేయాలని మీకు హితువు పలుకుతున్నాను.

# రీ-సర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో మండల సర్వేయర్,గ్రామ సర్వేయర్ లతో కలిసి భూముల హద్దులను రైతులకు చూపించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

**రాయదుర్గం,జూలై11.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లాలో భూముల సమగ్ర రీ-సర్వే ప్రక్రియ విజయవంతగా నిర్వహించాలని .రీ-సర్వే తర్వాత రాజముద్ర కలిగిన శాశ్వత పట్టాదారు పుస్తకాలు రైతులకు అందజేయడం చాలా సంతోషకరం. అయితే కేవలం పుస్తకం ఇవ్వడం మాత్రమే ముఖ్యం కాదు. భూమికి వేసిన సరిహద్దు రాళ్లు, సర్వే నంబర్ల హద్దులను సర్వేయర్ల ద్వారా రైతులకు వారి కళ్లెదుటే చూపించాలి. బలహీన వర్గాల రైతులకు చెందిన భూములకు హద్దులు స్పష్టంగా లేకపోవడం వల్ల ఇతరుల ఆక్రమణలకు గురయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి, అధికారులు స్వయంగా గ్రామ సభలు ఏర్పాటు చేసి, ఎస్సీ, ఎస్టీ రైతులకు వారి భూముల సరిహద్దులను హద్దు రాళ్లతో నిర్ధారించి చూపాలని ఆయన కోరారు. రాయదుర్గం పట్టణం లో ఆయన కార్యాలయం లో రైతు సంఘం నాయకుడు ఈశ్వర్ రెడ్డి ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ వాలంటేరి ఆర్గనైజేషన్ సభ్యులు ఎస్ కె అబ్దుల్లా ,కృష్ణ రెడ్డి తో కలిసి ఆయన విలేకర్లు తో మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా భూ వివాదాలు శాశ్వతంగా పరిష్కారం కావాలని ఆకాంక్షిస్తున్నాం. అధికారులు, సర్వే సిబ్బంది సమన్వయంతో గ్రామాల్లో పర్యటించి, ఏ ఒక్క రైతు కూడా హద్దులు తెలియక ఇబ్బంది పడకుండా చూడాలని విజ్ఞప్తి చేసారు. రీ-సర్వే పూర్తయిన ప్రతి గ్రామంలో మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ లతో కలిసి భూముల హద్దులను రైతులకు చూపించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా ఎస్సి ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డా. బి. వెంకట రమణ బాబు కోరారు.సత్వర చర్యలకు డిమాండ్ చేశారు. రాయదుర్గం మండలం పరిధిలోని మల్లపురం రెవెన్యూ గ్రామ పరిసరాలలో చదం గొల్లల దొడ్డి వెళ్ళే ప్రధాన రహదారి పక్కనే దాదాపు 40 ట్రాక్టర్ ల అక్రమ ఇసుక డంపును శుక్రవారం నాడు అధికారులు స్వాధీనం చేసుకొని సీజ్ చేయడాన్ని స్పందిస్తూ అక్రమ ఇసుక నిలువలను వెంటనే అధికారులు స్వాధీనం చేసుకోవాలి,ప్రభుత్వ నిభందల ప్రకారం



మరియు పరియావరణ పరిరక్షణ చట్టాల కింద భాధ్యుల పై కఠిన మైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది బిల్లే రవిని ఎంపిక పట్ల బిజెపి నాయకులు హర్షం

**ధర్మవరం,జులై11.అక్షర టైమ్స్:-** ధర్మవరం మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్గా అడ్వకేట్ బిల్లే రవిను ఎంపిక పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణ బిజెపి కార్యాలయంలో రవిని ఘనంగా సన్మానించారు. అనంతరం బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వడం బిజెపి పార్టీ ప్రత్యేకత అని తెలిపారు. న్యాయవాది బిలే రవి అంచలంచెలుగా ఎదిగి నేడు ఈ స్టేజికి రావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అంతేకాకుండా బీజేపీ పార్టీ బలోపేతానికి విశేషంగా సేవలు అందించడం పట్ల వారు కొనియాడారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ప్రోత్సాహంతో ఈ బాధ్యత దక్కడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీకి సంబంధించిన న్యాయపరమైన అంశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి



చట్టబద్ధంగా కృషి చేస్తారని పూర్తి విశ్వాసం ఉంది అని తెలిపారు. బిల్లే రవి మాట్లాడుతూ తనపై విశ్వాసము ఉంచి ఈ బాధ్యతల అప్పగించిన మంత్రికి పార్టీ నాయకత్వానికి బిజెపి కుటుంబానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ ప్రయోజనాల



పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, గిరాజి నగేష్ జగ్గా నాగరత్నమ్మ అనిల్, నబి రసూల్, గుండా పుల్లయ్య, జింక ప్రవీణ్ కుమార్, రోషన్ జమీర్ తదితరులు పాల్గొని బిల్లే రవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలపై అవగాహన..

**ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిప్పేంద్ర నాయక్**



**ధర్మవరం,జులై11.అక్షర టైమ్స్:-** ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలపై పట్టణ ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ దేశంలో యువత తక్కువగా ఉండడం కారణంగా కాన్పు కాన్పుకు మధ్య ఎడమ ఆరోగ్యకరమైన ఆనందకరమైన కుటుంబానికి ఆధారం అని ప్రజలలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కుటుంబ నియంత్రణ, మాతా శిశు ఆరోగ్యం, మహిళల సాధికారత, బాలికల విద్య, బాధ్యతాయుతమైన తల్లిదండ్రుల దృఢత్వం, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ పుష్పలత డాక్టర్ సురేష్ నాయక్ డాక్టర్ శ్రావణి డాక్టర్ శ్వేత డాక్టర్ జయంత్ డాక్టర్ లక్ష్మీ లత ఏఎన్ఎంఎస్, ఆశా కార్యకర్తలు మలేరియా ఎస్ యు ఓ.జయరాం నాయక్, మలేరియా అసిస్టెంట్లు, జీవోలు, ఎం ఓఅసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఘర్షణ కేసులో ఆరుగురు అరెస్టు

**పెద్దవడుగూరు,జులై11.అక్షర టైమ్స్:-** మండలంలోని చిన్నవడుగూరులో తెదేపా కార్యకర్తపై కత్తితో దాడిచేసి గాయపరిచిన కేసులో వైకాపాకు చెందిన నాయకులు ఆరుగురిని శనివారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్సై రాఘవేంద్రప్ప తెలిపారు. తెదేపా కార్యకర్త భాస్కర్ ను మధన్ మెహన్ రెడ్డి అనే వైకాపా నాయకుడు కత్తితో దాడిచేసి గాయపరిచిన విషయం తెలిసిందే. దీంతో దాడిచేసినా వ్యక్తితోపాటు మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈక్రమంలో వైకాపా, తెదేపా నాయకులు పోలీసు స్టేషన్ వద్దకు రాగా ఇరువర్గాలకు చెందిన నాయకులు పెట్రోలు బంకు వద్ద పరస్పరం దూషణలకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి ఇరువర్గాలను చెదరగొట్టి ఘర్షణను నిలుపుదల చేశారు. ఎలాంటి గొడవలు జరగనీయకుండా సీఐ నరేంద్రరెడ్డి, ఎస్సై రాఘవేంద్రప్ప చొరవ చూపారు.

# పట్టాదారు పాసుబుక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జేసి అస్మిత్ రెడ్డి





**యాడికి,జులై11.అక్షర టైమ్స్:-** రైతులకు పట్టాదారు పాసు బుక్కులను ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి చేతుల మీదుగా శనివారం పంపిణీ చేశారు. మండల పరిధిలోని చందన గ్రామంలో రీ సర్వే పూర్తి అవడంతో రైతులకు రాజముద్ర తో కూడిన పాస్ బుక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పాసు బుక్ పైన నేతల ఫోటోలు అవసరం లేదని మీ భూమి మీకు మాత్రమే హక్కు ఉంటుందని అన్నారు. అదేవిధంగా యాడికి మండలంలోని యాడికి కాల్వకు తప్పకుండా నీళ్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్ట్

**గాండ్లపెంట,జూలై11.అక్షర టైమ్స్:-** మండల పరిధిలోని కటారుపల్లి క్రాస్ సమీపంలో కోడి పందాల స్థావరాలపై పోలీసులు దాడులు శనివారం నిర్వహించారు కోడి పందాలు ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి ఒక్క కోడి పుంజు రూ 4.090 నగదు స్వాధీనం చేసుకున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ తెలిపారు



# పామిడి ఎంపీడీవో తేజోష్ణకు డిడిఓగా పదోన్నతి



**పామిడి,జూలై11.అక్షర టైమ్స్:-** పామిడి మండలం ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న కే.జోష్ణకు డిడిఓగా పదోన్నతి లభించింది. ఇందులో భాగంగా పెనుగొండ డివిజన్ డెవలప్మెంట్ అధికారి డిడిఓగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. మండల వ్యాప్తంగా ఉన్న అధికారులు,అనాధికారులు, రాజకీయ పార్టీలకు అతీతంగా నాయకులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నిరంతరం మండల అభివృద్ధి కోసం తపిస్తూ ప్రభుత్వమునకు చెందిన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందిన అధికారి తేజోష్ణను అభినందనలు తెలుపుతున్నారు. మహోన్నత భావాలు కలిగిన అధికారి మండలం నుంచి దూరమైపోతున్నందుకు గుండెల్లో బాధ ఉన్న పదోన్నతిపట్ల పైపైకి హర్షం వ్యక్తపరుస్తూ అభినందనలు తెలుపుతున్నరు.

# వర్షాబావం ఎల్ నినో ప్రభావం. పంటల బీమా తప్పక చేసుకోండి

**పామిడి,జూలై11.అక్షర టైమ్స్:-** ఈఏడాది సూపర్ ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, రైతులు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని పామిడి మండల వ్యవసయశాఖ అధికారి విజయ్ కుమార్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల తక్కువ వర్షపాతం నమోదయ్యే పరిస్థితులు మిక్కిలిగా కనిపిస్తున్నందున పంటల దిగుబడి లోటు ఏర్పడవచ్చునని, అందువల్ల ఆర్థిక నష్టాన్ని కొంతవరకు పంటల బీమా భర్తీ చేస్తుందని తెలిపారు. మండలంలోని రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న పంటల బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గడువులోపు నమోదు చేసుకోవాలని కోరారు. పంటల బీమా నమోదు కోసం రైతులు అవసరమైన పత్రాలతో సమీప రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే) లేదా వ్యవసాయశాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని వ్యవసాయఅధికారి తెలిపారు.



# పూర్తి అయిన ఉపాధ్యాయుల సర్దుబాటు కార్యక్రమం: ఎంఈఓ గోపాల్ నాయక్




**ధర్మవరం,జులై11.అక్షర టైమ్స్:-** ధర్మవరం డివిజన్లో ఉపాధ్యాయుల సర్దుబాటు పూర్తి చేయడం జరిగింది అని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు లేని చోట పాఠశాల నుండి విద్యార్థులు ఉన్న పాఠశాలలకు పాత డివిజన్ స్థాయిలో దాదాపు 18 మండలాల నుండి 29 మంది ఉపాధ్యాయులను డివిజనల్ స్థాయిలో సర్దుబాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సర్దుబాటు కార్యక్రమం శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో 3మెన్ కమిటీ ద్వారా ఎంఈఓ గోపాల్ నాయక్ ధర్మవరం ఎంఈఓ జయచంద్ర కొత్తచెరువు, సాయినాథ్ సీనియర్ అసిస్టెంట్, చంద్ర శేఖర్ మొదలగు వారు పూర్తి చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, ముత్యాల ప్ప రామకృష్ణ నాయ క్ వివిధ మండల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఏపీ పిటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 75 వ వజ్రత్సవ వేడుకలు

## రాష్ట్ర నాయకులు నాగార్జున రెడ్డి



**ధర్మవరం,జులై11.అక్షర టైమ్స్:-** పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణములో ఏపీ పిటీడీ (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ 75వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు..ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు నాగార్జున రెడ్డి ముఖ్య వ్యాఖ్యాతగా వ్యవహరించి 75 సంవత్సరాల ఎంప్లాయిస్ యూనియన్ గొప్ప తనాన్ని, సాధించిన విజయాలను గూర్చి వివరంగా తెలియజేసారు. యూనియన్ పతాకాన్ని రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఈశ్వరయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా వజ్రోత్సవ కేక్ ను డిపో లోని మహిళా ఉద్యోగులచె కటింగ్ చేయించారు. అనంతరం నాగార్జున రెడ్డి, ఈశ్వరయ్య మాట్లాడుతూ 75 సంవత్సరాల లో ఎంప్లాయిస్ యూనియన్ సాధించిన విజయాలను వివరించారు. వీక్లీ ఆఫ్ పద్ధతి నుండి వారానికి ఒక ఆఫ్ సాధించడం జరిగిందని, ఆర్టీసీ ఉద్యోగులను వడ్డీ వ్యాపారం నుండి కాపాడే ఉద్దేశంతో సిసిఎస్ సంస్థలు ప్రారంభించడం జరిగిందన్నారు. ట్రేడ్ విన్నర్ స్కీములు పునరుద్దించడం జరిగిందన్నారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో రీజినల్ నాయకులు నరసింహులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు తిరుమలేష్, ముస్తఫా, గ్యారేజి కార్యదర్శి మల్లికార్జున, సిస్టం సూపెర్వైజర్ ,సుధాకర్ అత్యధిక సంఖ్యలో ఉద్యోగ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ముచ్చు దత్త రెడ్డి మెరుపు సెంచరీ

## 15 సిక్సర్లు 9 ఫోర్లు 161 పరుగులు

## సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపైసిక్సర్ వర్షం



**అనంతపురం/రూరల్,జూలై11.అక్షర టైమ్స్:-** అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ ముచ్చు దత్త రెడ్డి విజయనగరంలో ఈరోజు జరిగిన మ్యాచ్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపై అనంతపురం జిల్లా సీనియర్ జట్టు మద్దతుగా పోటీల్లో సీనియర్ ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీల్లో రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టుపై మెరుపు సెంచరీతో పాటు 161 పరుగులు సాధించారు. అందులో 15 సిక్సర్లు, 9 ఫోర్లుతో అద్భుతంగా రాణించారు. ముచ్చు దత్తారెడ్డి కేవలం 106 బాల్స్లో 15 సిక్సర్లతో పాటు 9 ఫోర్లతో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. గ్రాండ్ ఫైనల్కు చేరుకోవడానికి వర్షం కురిపించారు. గ్రాండ్ ఫైనల్స్లో సౌత్ జోన్ బెంగుళూరుపై జరగబోయే టోర్నీలో అనంతపురం జట్టు మొదటి బ్యాటింగ్ ఎంచుకుంది.

# న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలి

## రాష్ట్ర కన్వీనర్ సాకే నరేష్



**అనంతపురం,జూలై11.అక్షర టైమ్స్:-** బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ సాకే నరేష్ మాట్లాడుతూ.. ఈమధ్య కాలంలో న్యాయవాదుల పై అనుచితంగా దాడులు జరుగుతున్నాయి అని ఒకటి క్లయింట్ రూపంలో కొద్దిమంది తమకు నచ్చని, తమకు వ్యతిరేకంగా ఏదైన కేసు వేస్తే దాడులు చేస్తున్నారు అన్నారు కొంత పొలిటికల్ గా కూడా దాడులు జరుగుతున్నాయి పోలీస్ వ్యవస్థ లో కూడా వీటికి సరైన స్పందన లభించడం లేదన్నారు ప్రభుత్వం న్యాయవాదుల వినతులను దృష్టిలో పెట్టుకొని రక్షణ చట్టం చేయాలని బిసి న్యాయవాదుల సంఘం డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు రామాంజి నేయులు, ప్రధాన కార్యదర్శి అశోక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి కిశోర్, ట్రెజరర్ మహేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# హనుమాన్ హమాలి యూనియన్ ఏర్పాటు



**శింగనమల,జులై11.అక్షర టైమ్స్:-** శింగనమల మండలము పెరవలి పంచాయతీ నాయనపల్లి క్రాసింగ్ దగ్గర హమాలీ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు అయినటువంటి వెంకట నాయుడు మరియు ఉపాధ్యక్షులు నాగేంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది . జిల్లా అధ్యక్షులు వెంకట నాయుడు మాట్లాడుతూ యూనియన్ సభ్యులు అందరూ కలిసి మెలిసి ఉండాలని కలిసికట్టుగా చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగనమల మండల కన్వీనర్ మారుతి నాయుడు మరియు పుచ్చకాయల రాము యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నల్లచెరువులో భారీ అవగాహన ర్యాలీ

## మహిళల ఆరోగ్యం, బాల్యవివాహాల నిర్మూలనపై ప్రత్యేక సందేశం

## ర్యాలీని ప్రారంభించిన తహసీల్దార్ రవి నాయక్






**నల్లచెరువు,జూలై11.అక్షర టైమ్స్:-** ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం విస్తృత అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లి-శిశు ఆరోగ్యం, బాల్యవివాహాల నిర్మూలన ప్రాధాన్యంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ, మహిళల ఆరోగ్యమే కుటుంబానికి, సమాజానికి బలమని పేర్కొన్నారు. ఒక బిడ్డ పుట్టిన తర్వాత కనీసం మూడు సంవత్సరాల విరామం ఇచ్చి రెండో బిడ్డను కనడం తల్లి, శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. బాల్యవివాహాలు తల్లి, బిడ్డల ఆరోగ్యంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా మాతా-శిశు మరణాలకు కూడా దారితీసే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. ఆరోగ్యవంతమైన కుటుంబ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నల్లచెరువు వైద్యాధికారి డాక్టర్ కల్పన, సీహెచ్ఓ రామచంద్రారెడ్డి కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించి ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కదిరి డివిజన్ శక్తి టీమ్ హెడ్ కానిస్టేబుల్ తిరుపాల్ సాగర్, మహిళా పోలీసు అధికారి అనూష మాట్లాడుతూ, వివాహం కాని యువతులు ప్రలోభాలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఎక్కడికీ వెళ్లరాదని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయ నంబర్లను వినియోగించాలని అవగాహన కల్పించారు. ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, మహిళల ఆరోగ్యం, బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించిన నినాదాలతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రామచంద్రారెడ్డి, సూపర్వైజర్ రెడ్డమ్మ, ఫార్మసీ అధికారి జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మీనారాయణ, ముస్తఫా, సూర్యనారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ తిరుపాల్ సాగర్, మహిళా పోలీసు అధికారి అనూష, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# గుంతకల్,పామిడి,వజ్రకరూర్ మండలకు సాగునీరు,త్రాగునీరు రాగులపాడు కాలువ నుండి నీరు ఇవ్వాలి

## లేకుంటే సీఎం చంద్రబాబు సభలో నల్ల జెండా నిరసన చేస్తాం: డీ.జగదీష్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి





**గుంతకల్,జూలై11.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ లో పత్రిక విలేకరుల సమక్షంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి జగదీష్ మాట్లాడుతూ.హంద్రీనీవా పరివాహక ప్రాంతంలోని అన్ని మండలాలకు కృష్ణా జలాలు ఆయకట్టుకు నీరు కేటాయించినప్పటికీ గుంతకల్లు నియోజకవర్గం లోని ఆయ కట్టుకు నీళ్లు ఇవ్వలేదన్నారు. సిపిఐ పార్టీ మరియు ఇతర రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేస్తే, కేవలం మూడు చెరువులకు మాత్రం నీళ్లు అందించినారు. గత పది సంవత్సరాలుగా వజ్రకరూరు గుంటకల్, పామిడి మండలాలకు రాగులపాడు కాలువ నుండి నీరు ఇవ్వాలని ఆందోళన చేస్తే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2017లో ఆయన పుట్టినరోజు కానుకగా పామిడి సభలో రాగులపాడు కాలం నుండి మూడు మండలాల్లోని చెరువులకు,చెక్కుడేమ్లకు కుంటలకు,కృష్ణా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ అప్పటి ప్రభుత్వము అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చి దిగిపోయింది. మరల అధికారంలోకి వచ్చిన వైయస్సార్ ప్రభుత్వం ఫైనాన్షియల్ అప్రూవల్ ఇచ్చి టెండర్ కూడా పిలిచినది. కానీ నిధులు ఉన్నందువల్ల భూసేకరణ జరగలేదు. పనులు ప్రారంభం కాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరల రైతులు సిపిఐ ఇతర రాజకీయ పార్టీలు రైతు సంఘాలు మంత్రులను కలిసి ఎమ్మెల్యే ద్వారా పనులు చేపట్టాలని ఒత్తిడి తీసుకురావడం జరిగింది.మార్చి నెలలో మున్సిపల్ కార్యాలయం ఎదుట పది రోజులు పాటు అన్ని గ్రామాల రైతులు సామూహిక దీక్షలు చేపడితే స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ముఖ్యమంత్రితో మాట్లాడినాను, రా గు లపాడు కాలువకు నిధులు ఇచ్చేదానికి అంగీకరించినాడు. భూసేకరణ ప్ర ప్రక్రియ పూర్తి చేసి జూలై నెలలో పనులు చేపడతామని గట్టిగా హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఎటువంటి నిధులు రాలేదు. అందువల్ల ఆగస్టు నెలలో ఉరవకొండ నియోజకవర్గం పర్యటనకు ముఖ్యమంత్రి వస్తున్నట్లు తెలిసింది. ఆ సభలో అన్ని గ్రామాల రైతులను సమీకరించి నల్ల జెండాలతో నిరసన తెలపాలని సిపిఐ పార్టీ నిర్ణయించింది. ముఖ్యమంత్రి పైన వ్యతిరేకంతోనో, రాజకీయంగానో మా పార్టీ ఆందోళన చేపట్టడం లేదు. కేవలం రైతుల పక్షాన నిలబడి కాలువకు నిధులు రాబట్టడానికి ఈ ఆందోళనకు నిర్ణయం తీసుకున్నాము. కావున ప్రభుత్వం ఇప్పుడైనా స్పందించి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఉన్నాము. రాగులపాడు నుండి పిల్ల కాలువను ఏర్పాటు చేస్తే 12 చెరువులకు, పది చెక్ డ్యామ్ లు, 10 వేల బోరు బావులు, వజ్రకరూర్,గుంతకల్లు, పామిడి మండలాల్లోని గ్రామాలకు మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఆందోళన చేయగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా 2020లో వైసీపీ ప్రభుత్వం 293 జీవోను విడుదల చేసి 40.73 కోట్లు నిధులు అందజేస్తున్నామని టెండర్ అగ్రిమెంట్లు పూర్తి చేశారన్నారు. భూ సేకరణకు నిధులు మంజూరు కాకపోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. కాలువ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లో ఆర్థిక శాఖ మంత్రి, జలవనరుల శాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించిన ప్రయోజనం లేదన్నా ఆగస్టు నెలలో ఉరవకొండలో నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రికి నల్ల జెండాలతో నిరసన తెలియజేయాలని సీపీఐ పార్టీ నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రాంతీయ రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్దేశంతో రైతులను కలుపుకొని నల్ల జెండాలతో నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వీరభద్ర స్వామి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు మహేష్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గౌస్ పాల్గొన్నారు

# గుంతకల్ పట్టణంలో రెచ్చిపోతున్న దొంగలు ప్రజలను భయందోళన గురి చేస్తున్నారు



**గుంతకల్,జూలై11.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణంలో నందు గల దొంగలు మరి విచిత్రంగా రెచ్చిపోతున్నారు పట్టణంలో ఇంద్రనగర్ కాలనీలో నాగరాజ్ అనే వ్యక్తి ఇంట్లోకి ఎవరు లేని సమయం చూసి దూడంగులు చోరీకి పాల్పడ్డారు ఆ సమయంలో నాగరాజు అనే వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయం చూసి బీరువాలో ఉన్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు అలాగే ఇంటి ఆవరణంలో దొంగతనం చేసి చాలా తెలివిగా దూడంగులు ఉపయోగించి ఇంటి లోపల గాని బయట గాని గుర్తులు తెలియకుండా కారంపొడి చల్లి దొంగతనంకు పాల్పడినారు అక్కడ ఉన్న ప్రజలు మాట్లాడుతూ దొంగతనం మరవకుండే మరో ఇంకో దొంగతనంకి పాల్పడుతున్నారు కేవలం ఒక వారంలోనే రెండు దొంగతనాలు జరిగాయి ఇటువంటి దొంగలను తొందరగా పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు పోలీసులు మాట్లాడుతూ వాళ్ళని వీలైనంత తొందరగా పట్టుకొని చట్టానికి పట్టించి కఠినంగా శిక్షిస్తామని తెలియజేశారు.

# పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**గుంతకల్,జూలై11.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** గుంతకల్ పట్టణం పవిత్రమైన పుణ్యక్షేత్రం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి కి ఆలయంలో శనివారం కావడంతో స్వామివారికి విశేష పూజలు ఘనంగా చేశారు చుట్టుపక్క ప్రాంతాల నుంచి కర్ణాటక నుంచి ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు అనంతరం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి వారికి తమలపాకుల మాల, వడమాల లు, ఆకు పూజ భక్తులు సమర్పించారు అలాగే భక్తులు స్వామి వారిని దర్శించుకొని కొంతమంది ఆలయం దగ్గర శనివారం నిద్రపోయి ఆదివారం ఉదయం లేచి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకొని చుట్టుపక్కల ప్రాంతాలు ప్రజలు తమ ఊరికి వెళ్ళిపోతారు అలాగే శనివారం కసాపురం పోలీస్ స్టేషన్ పోలీసులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గొడవలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భక్తి శ్రద్ధలతో హజరత్ మస్తాన్ వలి గంధం ఊరేగింపు

## భక్తులతో పోటెత్తిన మస్తాన్ వలి దర్గా



**గుంతకల్,జూలై11.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి :** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం లో పాత గుంతకల్ లో వెలసిన హజరత్ మస్తాన్ వలి 391 వ ఉరుసు ఉత్సవాలు శనివారం ఉదయం భక్తి శ్రద్దలతో ఘనంగా జరిగాయి అనంతరం మస్తాన్ వలి స్వామి వారి గంద0న్ని పట్టణంలోని పురవీధుల్లో గుండా మేళ తాళాలు నడుమ ఊరేగింపు నిర్వహించారు అలాగే వివిధ రాష్ట్రాల నుంచి మరియు కర్ణాటక నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మస్తాన్ వలి స్వామివారిని దర్శించుకొని చక్కెర చదివింపులు చదివించారు నిరంతరం దర్గా దగ్గర ఎటువంటి గొడవలు అరచకాలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మస్తాన్ వలి దర్గా భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ పండ్లు మీకు ఎక్కడైనా కనిపించాయా..? విడిచిపెట్టకుండా తెచ్చుకుని తినండి ఎందుకంటే..?



సాధారణంగా చాలా మంది తమకు తెలిసిన పండ్లనే తరచూ తింటుంటారు. వాటిల్లో సీజనల్ పండ్లు కూడా ఉంటాయి. అయితే తెలియని పండ్లు మార్కెట్లో అందుబాటులో ఉన్నా వాటి గురించి అంతగా పట్టించుకోరు. కానీ అవే అనేక లాభాలను అందిస్తాయి. అలాంటి పండ్లను తినకపోతే అనేక ఆరోగ్య ప్రయోజనాలను కోల్పోతారు. అలాంటి పండ్లలో మల్బెర్రీ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు చాలా చోట్ల లభిస్తున్నాయి. సూపర్ మార్కెట్లతోపాటు బయట పండ్ల దుకాణాల్లోనూ చిన్న చిన్న బాక్సుల్లో ఈ పండ్లను ఉంచి విక్రయిస్తున్నారు. ఇవి అంత తియ్యగా ఉండవు. కానీ రుచిగానే ఉంటాయి. ఈ పండ్లు అనేక పోషకాలను కలిగి ఉంటాయి. వీటిని పోషకాలకు నిలయంగా చెబుతుంటారు. ఈ పండ్లను తింటే పలు వ్యాధులను నయం చేసుకోవడమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

### నొప్పులు, వాపులకు..

మల్బెర్రీ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులను, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్ను తొలగిస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. శరీరంలోని వాపులు సైతం తగ్గిపోతాయి. మల్బెర్రీ పండ్లలో డీఎన్జే అనే ఓ సమ్మేళనం ఉంటుంది. దీని వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు గ్లూకోజ్ గా మారి రక్తంలో నెమ్మదిగా కలుస్తాయి. దీంతో షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. ఈ పండ్లను తినడం వల్ల ఇన్సులిన్ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

మల్బెర్రీ పండ్లలో ఉండే అనేక పోషకాలు హృదయ సంబంధిత వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పండ్లను తింటుంటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ఈ పండ్లలో ఉండే పొటాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. మల్బెర్రీ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతుంది. చర్మం సురక్షితంగా ఉండేలా చూస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఉండే ఐరన్ ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయ పడుతుంది. దీని వల్ల రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది.

### జీర్ణ వ్యవస్థకు..

మల్బెర్రీ పండ్లలో విటమిన్లు కె, ఇ సైతం అధికంగా ఉంటాయి. విటమిన్ కె వల్ల గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డకడుతుంది. దీంతో రక్త స్రావం జరగకుండా ఆపవచ్చు. విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. మల్బెర్రీ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. మల్బెర్రీ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటుంటే క్యాన్సర్ కణాలు వృద్ధి చెందవు. దీనిపై సైంటిస్టులు అధ్యయనాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇలా మల్బెర్రీ పండ్లను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు, కనుక ఇకపై మీకు ఈ పండ్లు కనిపిస్తే విడిచిపెట్టకుండా కొని తెచ్చుకుని తినం

# బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే హవా.. ఆ దెబ్బకు 4 ఏళ్ల రికార్డులు బద్దలు..



ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల కారణంగా కీలకమైన సరఫరా మార్గాలు మూతపడటంతో అంతర్జాతీయ మార్కెట్లో అల్యూమినియం ధరలు గత నాలుగేళ్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతుంటే, పరిశ్రమలకు కీలకమైన ఈ సిల్వర్ మెటల్ మాత్రం ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. అసలు ఈ ధరల పెరుగుదలకు కారణాలేంటి? భారత మార్కెట్‌పై దీని ప్రభావం ఎలా ఉండబోతోంది? పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ కమోడిటీ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లోహమైన అల్యూమినియం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడుతుందనే భయాందోళనల మధ్య, సోమవారం అల్యూమినియం ధరలు గత నాలుగు ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో అల్యూమినియం ధరల జోరు మామూలుగా లేదు.

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్: మూడు నెలల బెంచ్‌మార్క్ అల్యూమినియం ధర టన్నుకు 3,544 డాలర్లను తాకింది. ఇది మార్చి 2022 తర్వాత అత్యధికం.

షాంఘై ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్: ఇక్కడ ధరలు 3.29శాతం పెరిగి 25,310 యువాన్లకు (3,658 డాలర్లకు) చేరుకున్నాయి.

భారత మార్కెట్: మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలో అల్యూమినియం ధర 3శాతం పెరిగి రూ.350.90 వద్ద ట్రేడ్ అవుతోంది.

### ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు

ప్రపంచ అల్యూమినియం ఉత్పత్తిలో సుమారు 9శాతం వాటా కలిగిన కీలకమైన గల్ఫ్ జలమార్గం హార్ముజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయం కలగడం ప్రధాన కారణం. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం ఈ మార్గాన్ని ప్రమాదంలో పడేసింది. ఖతార్‌కు చెందిన ఖతాలమ్ స్మెల్టర్ తన ఉత్పత్తిని తగ్గించడం, అలాగే అల్యూమినియం బహ్రెయిన్ షిప్‌మెంట్లపై ఫోర్స్ మేజర్ ప్రకటించడంతో మార్కెట్ ఒక్కసారిగా వేడెక్కింది. అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్ అవసరం. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం కలిగితే, స్మెల్టర్ల పనితీరు దెబ్బతింటుందనే ఆందోళన నెలకొంది.

### బంగారం, వెండి ధరల్లో భిన్నమైన ధోరణి

సాధారణంగా యుద్ధ సమయాల్లో బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో డాలర్ బలంగా ఉండటంతో బులియన్ మార్కెట్ ఒత్తిడికి లోనైంది. బంగారం, వెండి ధరలు దాదాపు 3.5శాతం వరకు పతనమవ్వడం గమనార్హం. ప్రస్తుతం వీజశలో బంగారం ధర రూ.1.61 లక్షల కంటే తక్కువకు పడిపోయింది.

### మున్ముందు ధరలు ఎలా ఉండవచ్చు?

కోటక్ సెక్యూరిటీస్ నిపుణుడు అనింద్య బెనర్జీ అభిప్రాయం ప్రకారం.. మధ్యప్రాచ్యం ఏటా 65 లక్షల టన్నుల అల్యూమినియంను ఉత్పత్తి చేస్తుంది. సరఫరా గొలుసులో ఇబ్బందులు కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో అల్యూమినియం ధర టన్నుకు 3,800 డాలర్ల నుండి 4,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉంది అని ×చీ+ కమోడిటీ స్ట్రాటజిస్ట్ ఎవా మాంథే అంచనా వేశారు. నిర్మాణ రంగం, ప్యాకేజింగ్, ఆటోమొబైల్ పరిశ్రమల్లో అల్యూమినియం వాడకం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ధరల పెరుగుదల ఆయా రంగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

# ఎన్ని సంవత్సరాలు రెంట్‌కి ఉంటే.. అద్దె ఇల్లు సొంతమవుతుంది.? ఎవ్వరికీ తెలియని నిజం




అద్దెకున్న వ్యక్తులు 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లిస్తే ఆస్తికి యజమానులుగా మారతారనేది ఒక అపోహ. అయితే, భారతీయ చట్టాల ప్రకారం, అద్దెదారుడు అద్దె చెల్లిస్తూనే ఉంటే శాశ్వత అద్దెదారుడిగా మారతారే తప్ప, ఆస్తి యాజమాని టైటిల్ డీడ్ ద్వారా మాత్రమే బదిలీ అవుతుంది. యజమాని ఆస్తి పన్ను చెల్లింపుదారుగా కొనసాగుతాడు. అద్దెకున్న వ్యక్తులు ఆస్తికి పూర్తి యజమానిగా మారగలడా? అనే ప్రశ్న అనేక మందిలో గందరగోళాన్ని సృష్టిస్తుంది. అద్దెదారులు, యజమానుల మధ్య ఆస్తి హక్కులు, బాధ్యతలు, ముఖ్యంగా దీర్ఘకాలిక అద్దెకు సంబంధించిన చట్టపరమైన అంశాలను ఇప్పుడు తెలుసుకుందామా.. అద్దెదారుడు 12 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం అద్దె చెల్లిస్తూ ఉంటే, ఆ ఆస్తి అతనికి సొంతం అవుతుందనే ఒక అపోహ ఉంది. అయితే, వాస్తవ చట్టపరమైన స్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

### అద్దెదారుడి పట్ల యజమానుల తీరు, అద్దెదారుడి సమస్యలు:

అద్దె ఇళ్లల్లో నివసించేవారు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఉదాహరణకు, 25 సంవత్సరాలకు లీజుకు ఇచ్చిన షాపులను, గడువు ముగియకముందే మూడు రోజుల్లో ఖాళీ చేయమని ఆదేశించారు. జిమ్ వంటివి దశాబ్దాలుగా అద్దెకు నడుస్తున్నప్పటికీ, కొత్త యజమానులు ఖాళీ చేయమంటే తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. దీర్ఘకాలం ఒకేచోట వ్యాపారం చేయడం వల్ల ఏర్పడిన కస్టమర్ బేస్, సెటిల్మెంట్ వదిలి వెళ్లడం అద్దెదారులకు కష్టతరం. యజమానులు రెంట్ పెంచడం లేదా సమస్యలు సృష్టించడం ద్వారా వారిని ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తుంటారు.

### యజమానుల సమస్యలు, 12 సంవత్సరాల నిబంధన:

అద్దెదారులకు సమస్యలు ఉన్నట్టే, యజమానులకు కూడా కొన్ని సవాళ్లు ఉంటాయి. కొందరు అద్దెదారులు దీర్ఘకాలం ఒక ఆస్తిలో నివసిస్తున్నప్పుడు, “12 ఏళ్లు దాటితే ఇది నాదే” అని వాదిస్తారు. దీనికి ఢిల్లీలోని కరోల్ బాగ్ ఉదాహరణ. అక్కడ ఒక ఆస్తిని 150 రూపాయల అద్దెకు తీసుకుని 50 సంవత్సరాలుగా ఖాళీ చేయకుండా ఉన్న సందర్భం ఉంది. హైదరాబాదులోని ఓల్డ్ సిటీలో వక్ఫ్ బోర్డు ఆస్తుల్లో కొందరు నెలకి ఐదు రూపాయల అద్దె కడుతూ 50 ఏళ్లుగా ఉంటున్నారు. ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, 12 సంవత్సరాల నిబంధన అద్దెదారుకు ఆస్తిపై యాజమాని హక్కులను కల్పించదు. చట్టం దృష్టిలో, మీరు “శాశ్వత అద్దెదారు”గా మాత్రమే ఉంటారు.

### చట్టపరమైన వివరణ -- యాజమాని ఎం. శాశ్వత అద్దె:

భారతీయ చట్టం ప్రకారం, 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లించినప్పటికీ, అద్దెదారు ఆస్తికి యజమానిగా మారడు. యజమానిని టైటిల్ డీడ్ ద్వారా నిర్ణయిస్తారు. ప్రాపర్టీ టాక్స్ ఎప్పుడూ ఆస్తి యజమాని పేరు మీదే ఉంటుంది. యజమానే దానిని చెల్లిస్తాడు. అద్దెదారుడు తన పేరు మీద ప్రాపర్టీ టాక్స్ రసీదు తెచ్చుకున్నా లేదా ఇతర బిల్లులను(ఎలక్ట్రిసిటీ, వాటర్) తన పేరు మీద మార్చుకున్నా, అది అతనికి టైటిల్ డీడ్ హక్కును ఇవ్వదు. యజమానిగా కావాలంటే, సదరు యజమాని ఆస్తిని అమ్మడానికి అంగీకరించాలి. అందుకు సంబంధించిన చట్టపరమైన పత్రాలు(అగ్రిమెంట్ ఆఫ్ సేల్, మనీ రిసీప్ట్) ఉండాలి. ఒక తెల్ల కాగితంపై యజమాని సంతకం తీసుకుని, దానిని అమ్మకం ఒప్పందంగా, డబ్బు అందుకున్న రసీదుగా చూపిస్తే తప్ప, కేవలం అద్దె చెల్లింపు ద్వారా ఆస్తి యజమాని కాలేరు. అందువల్ల, 12 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అద్దెకు నివసించడం వల్ల ఒక వ్యక్తి “శాశ్వత అద్దెదారు”గా మారతాడే తప్ప, ఆస్తికి పూర్తి యజమానిగా మారడు. యజమాని ఆస్తిని ఖాళీ చేయించాలంటే, చట్టపరమైన ప్రక్రియను పాటించాలి, కొన్నిసార్లు అద్దెదారుకు నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుంది.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. మార్చి 11 నుంచి పరుగులు.. ఈ రూట్ ఫిక్స్..




తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణలో మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. మార్చి 11న ఈ రైలు ప్రారంభం కానుందని సమాచారం. ఇంకా అధికారికంగా ప్రకటన రానప్పటికీ.. దాదాపు ఆ రోజు నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ప్రజలకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల గుండా పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు సర్వీసులు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం సౌకర్యం అందించేందుకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ రైలు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ, ఏపీ మీదుగా తమిళనాడుకు ఇది వెళ్తుంది. దీని వల్ల సరమైన రైలు కనెక్టివిటీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు గురించి మరిన్ని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఈ స్టేషన్ల మధ్య ప్రయాణం

త్వరలో తెలుగు రాష్ట్రాలకు కొత్త అమృత్ భారత్ రైలు రానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి మధ్య ఈ రైలును ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ రైల్లో సూపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. దూర ప్రయాణికులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ట్రైన్ ప్రవేశపెడుతున్నారు. మూడు రాష్ట్రాలను ఈ రైలు కలుపుతుంది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ ప్రజలకు మెరుగైన రైల్వే కనెక్టివిటీ లభించనుంది. త్వరలోనే ఈ రైలు ప్రారంభం కానుండగా.. షెడ్యూల్, స్టాప్ వివరాలు ప్రారంభం తేదీకి ముందు ప్రకటించనున్నారు. తమిళనాడు, ఏపీ, తెలంగాణ మధ్య ప్రయాణించేవారికి సులభతర ప్రయాణాన్ని అందిస్తుందని రైల్వేశాఖ స్పష్టం చేసింది. ఇక చర్లపల్లి నుంచి రైలు కనెక్టివిటీని పంచనుంది.

### మార్చి 11న ప్రారంభం

మార్చి 11న ఈ రైలును ప్రారంభించనున్నారని తెలుస్తోంది. చర్లపల్లి నుంచి బయల్దేరే ఈ రైలు... నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈ రోడ్, కోయంబత్తూర్, పాలక్కాడ్, ఎర్నాకుకలం, కొట్టాయం, కొల్లాం మీదుగా తమిళనాడుకు చేరుకుంటుంది. 1500 కిలోమీటర్ల మేర ప్రయాణించే ఈ రైలు.. 30 గంటల్లో గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇక ఈ రైలులో బయో టాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు, ఛార్జింగ్ పాయింట్లు వంటి సౌకర్యాలు ఉంటాయి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ముజఫర్‌పూర్, తిరువనంతపురం మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నాయి. ఇది కూడా అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి మూడు రైళ్లు వెళ్లినట్లు అవుతుంది. సామాన్యుల కోసం ఈ రైళ్లను తీసుకొస్తున్నారు. నాన్ ఏసీ ప్రయాణికుల కోసం వీటిని ప్రవేశపెడుతున్నారు. తక్కువ ధరలో బెస్ట్ జర్నీ వీటిల్లో చేయవచ్చు. దీంతో ఈ రైళ్లకు డిమాండ్ ఎక్కవగా ఉంటుంది.

# దేవుడా.. బంగారం అంత పెరుగుతుందా.. నోస్ట్రాడమస్ జోస్యంతో ప్రపంచం షాక్..



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఇలాంటి అనిశ్చిత సమయాల్లో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. అటు నోస్ట్రాడమస్ ప్రవచనాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే, ఇటు మార్కెట్ నిపుణులు మాత్రం భిన్నమైన విశ్లేషణలు చేస్తున్నారు.అసలు బంగారం ధరలు మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయి..? పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ మధ్య దాడులు తీవ్రతరమవ్వడం, హార్ముజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టాయి. సాధారణంగా యుద్ధం ఉంటే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుతం మార్కెట్లో సీన్ రివర్స్ అవుతోంది. బంగారం, వెండి ధరలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలోనే ఫ్రెంచ్ జ్యోతిష్కుడు నోస్ట్రాడమస్ అంచనాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నోస్ట్రాడమస్ తన ప్రవచనాల్లో ఏడు నెలల యుద్ధం, రాత్రిపూట దాడుల గురించి ప్రస్తావించారు. వీటిని విశ్లేషకులు ఆధునిక డ్రోన్ దాడులకు, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి సంకేతంగా భావిస్తున్నారు. యుద్ధం కారణంగా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. 2026 నాటికి తులం బంగారం ధర రూ.4.5 లక్షలకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం ఊహాజనిత ప్రవచనాలు మాత్రమేనని, వీటికి మార్కెట్ నిర్ధారణ లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.


### మార్కెట్లో ప్రస్తుత పరిస్థితి

యుద్ధం ఉన్నప్పటికీ, సురక్షితమైన ఆస్తులుగా భావించే బంగారం, వెండి ధరలు ప్రస్తుతం కొత్త లాభాలను అందుకోలేక ఇబ్బంది పడుతున్నాయి. వీజశ మార్కెట్లో బంగారం ధర దాదాపు 1శాతం తగ్గి రూ.1,59,400 కనిష్ట స్థాయికి చేరింది. ఏప్రిల్ 2026 నాటి రికార్డు గరిష్టం నుండి చూస్తే దాదాపు 18శాతం తగ్గింది. కిలో వెండి ధర రూ.2.60 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇది 2026 ఆరంభంలో ఉన్న గరిష్ట స్థాయి నుండి 41శాతం పడిపోవడం గమనార్హం. స్పాట్ గోల్డ్ ఔన్సుకు 5,100 డాలర్ల కంటే తక్కువకు, వెండి 84 డాలర్ల కంటే తక్కువకు పడిపోయాయి. అమెరికా డాలర్ బలోపేతం కావడమే దీనికి ప్రధాన కారణం.

### ధరలు ఎందుకు తగ్గుతున్నాయి?

యుద్ధ సమయంలో బంగారం పెరగాలి, కానీ అమెరికాలో ద్రవ్యోల్బణ భయాల వల్ల ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు ఉన్నాయి. దీనివల్ల డాలర్ విలువ పెరిగి, పెట్టుబడిదారులు బంగారం వైపు కాకుండా డాలర్ వైపు మొగ్గు చూపుతున్నారు. రిద్ధిసిద్ధి బులియన్స్, ఎన్రిచ్ మనీ నిపుణుల ప్రకారం.. దీర్ఘకాలంలో బంగారం, వెండి ఇప్పటికీ బలంగానే ఉన్నాయి. బంగారం 5,000 డాలర్ల వద్ద బలమైన సపోర్ట్ ఉంది. ఒకవేళ 5,400 -- 5,600 డాలర్ల స్థాయిని దాటితే మళ్లీ కొత్త రికార్డులను సృష్టించవచ్చు. ఇక వెండి వెండి 90-95 డాలర్ల పైన స్థిరంగా కొనసాగితే, మళ్లీ 110 డాలర్ల మార్కును తాకే అవకాశం ఉంది. యుద్ధ వాతావరణం, భౌగోళిక అనిశ్చితి ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత తగ్గుదల కేవలం తాత్కాలికమేనని దీర్ఘకాలికంగా బంగారం తన విలువను నిలుపుకుంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే నోస్ట్రాడమస్ చెప్పినట్లు లక్షల రూపాయల ధర పెరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి..

# మార్చి 31 డెడ్ లైన్.. ఆలోపు ఈ పని చేయకపోతే జరిమానా కట్టాల్సిందే..



కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నారా.. అయితే మార్చి 31లోపు మీరు ఖచ్చితంగా ఈ పని చేయల్సిందే. లేకపోతే అకౌంట్ ఇనాక్టివ్ అవ్వడంతో పాటు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అందుకే ఈ విషయాన్ని ముందే గమనించాలి. మీరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ పెన్షన్ సిస్టమ్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారా..? అయితే మీకు బిగ్ అలర్ట్. మార్చి 31వ తేదీలోపు మీరు మినిమం డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. లేకపోతే మీ అకౌంట్ ఆటోమేటిక్‌గా ఇనాక్టివ్ అవుతుంది. దీంతో మార్చి 31లోపు తప్పకుండా చెల్లించండి. ఆ తర్వాత మీరు భారీగా జరిమానాలతో పాటు అకౌంట్ కూడా ఇనాక్టివ్ అవుతుంది. ఏయే స్కీమ్‌లో మినిమం డిపాజిట్ ఎంతవరకు చెల్లించాలి..? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### పీపీఎఫ్ స్కీమ్

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎవరైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. బ్యాంకులు లేదా పోస్టాఫీసుల ద్వారా అకౌంట్ సులువుగా ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి మినిమం రూ.500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే అకౌంట్‌ను ఇనాపరేటివ్‌గా పరిగణిస్తారు. అకౌంట్ ఆగిపోతే లోన్, విత్‌డ్రా సౌకర్యాలు ఆగిపోతాయి. ఒక్కసారి ఇనాక్టివ్ అయితే మళ్లీ యాక్టివ్ చేసుకునేందుకు ఏడాదికి రూ.50 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది.

### సుకన్య సమృద్ధి యోజన

ఇక ఈ పెట్టుబడి అకౌంట్ ఉన్నవారు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో రూ.250 తప్పనిసరిగా జమ చేయాలి. లేకపోతే రూ.50 జరిమానా పడుతుంది. అంటే రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అకౌంట్ మళ్లీ యాక్టివ్ అవుతుంది. అకౌంట్ ఇనాక్టివ్ అవ్వకుండా ఉండాలంటే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31లోపు మినిమం అమౌంట్ జమ చేయండి

### నేషనల్ పెన్షన్ సిస్టమ్

ఇక నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కనీసం ప్రతీ ఆర్థిక సంవత్సరంలో మినిమం డిపాజిట్ రూ. వెయ్యి జమ చేయాల్సి ఉంటుంది. మార్చి 31లోపు చేయకపోతే ఆ తర్వాత ఖాతా ఇనాక్టివ్ అవుతుంది. ఆ తర్వాత మళ్లీ యాక్టివేట్ చేసుకోవాలంటే రూ.100 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇక మినిమం డిపాజిట్ వేయకపోతే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా నిలిచిపోతాయి. ఇక కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇతర బీమా పథకాలకు కూడా ఇవే రూల్స్ వర్తిస్తాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాల్లో లక్షల మంది ఖాతాదారులుగా ఉన్నారు. వీటి ద్వారా లక్షల మందికి ఆర్థిక, ఆరోగ్య భద్రత లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు కావడంతో భద్రత ఉంటుందనే కారణంతో చాలామంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడితో వీటిని కొనసాగించవచ్చు. గరిష్టంగా ఎంతవరకైనా వీటిల్లో డబ్బులు పొదపు చేసుకోవచ్చు. వీటిల్లో దీర్ఘకాలంలో ఆదాయం కూడా అధికంగా లభిస్తుంది.

# బంగారం ధరలు మరింత చౌక.. త్వరలో మరోసారి భారీ పతనం..! కారణం ఏంటంటే..?

బంగారం ధరలు గత వారం రోజులుగా కుప్పకూలుతూనే ఉన్నాయి. రోజురోజుకి పడిపోతూ కొనుగోలుచేసేవారికి ఊరట కల్గిస్తున్నాయి. అయితే గోల్డ్ రేట్లు రానున్న రోజుల్లో మరింత తగ్గిపోతాయనే వార్తలు వస్తున్నాయి. దీనికి పలు కారణాలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. బంగారం, వెండి ధరలు గత కొద్ది రోజులుగా భారీగా పడిపోతూ వస్తోన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం, పశ్చిమాసియాలో దారుణ పరిస్థితుల క్రమంలో కూడా ఊహించని విధంగా పసిడి ధరలు తగ్గడం చాలామంది పెట్టుబడిదారులను ఆయోమయంలో పడేస్తోంది. సాధారణంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో ధరలు పెరుగుతాయి. కానీ ఈ సారి సీన్ రివర్స్ అవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. యుద్ధ సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల్లోకి తన డబ్బులను తరలిస్తారు. దీని వల్ల పసిడి ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఈ సారి చమురు ధరలు పెరగడం, యుద్ధ ప్రభావం క్రమంలో కొంతమంది పెట్టుబడిదారులు బంగారం, వెండిని విక్రయించడానికి ప్రేరేపించాయి.

### లాభాల బుకింగ్

బంగారం ధరలు తగ్గడానికి లాభాల బుకింగ్ ఒక కారణంగా తెలుస్తోంది. ఇటీవల సంక్షోభం క్రమంలో బంగారం పెరగడం వల్ల చాలమంది పెట్టుబడిదారులు లాభాలు పొందారు. ఆ తర్వాత ముడి చమురు ధరలు పెరగడంపై స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెరిగింది. దీంతో కొంతమంది ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో కొంత భాగాన్ని విక్రయించి ఇతర చోట్ల నష్టాలను భర్తీ చేశారు. బంగారం ధరల తగ్గుదలకు ఇదొక కారణంగా చెప్పవచ్చు.

### డాలర్ బలపడటం

ఇక డాలర్ బలపడటం కూడా గోల్డ్ రేట్లు కుప్పకూలడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. డాలర్ పెరిగినప్పుడు ఇతర కరెన్సీలను ఉపయోగించే కొనుగోలుదారులకు పసిడి మరింత ఖరీదు అవుతుంది. ఇక యూఎస్ ట్రెజరీ రాబడి పెరగడం వల్ల బంగారం వంటి రాబడి లేని ఆస్తుల ఆకర్షణను తగ్గిస్తుంది. ఇక ద్రవ్యోల్బణం పెరుగుతున్న క్రమంలో ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొతను ఆలస్య చేస్తోందనే అంచనాలు మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. దీంతో పసిడి ధరలపై దీని ప్రభావం పడుతుంది.

### సెంట్రల్ బ్యాంకుల సెంటిమెంట్



ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. మార్కెట్లలో ఒత్తిడి నెలకొన్నప్పుడు లిక్విడిటీని పెంచుకోవడానికి సెంట్రల్ బ్యాంకులు తమ గోల్డ్ నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించుకుంటూ ఉంటాయి. ఇది జరిగితే మార్కెట్ సరఫరా పెరుగుతోంది. డిమాండ్ బలంగా ఉన్నప్పటికీ ధరలపై ఒత్తిడి తెచ్చే అవకాముంది.